SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 08 ఏప్రిల్ 2024





# రాష్ట్రాన్ని డ్రగ్స్ క్యాపిటల్ చేసిన వైసీపీని ఈడ్చి పారేద్దాం

* ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకొనే బాధ్యత మాది అని అనకాపల్లి నూకాలమ్మ తల్లి సాక్షిగా చెబుతున్నా
* 25 వేల కిలోల డ్రగ్స్ వైసీపీ పాలకులకు తెలియకుండా వస్తాయా..?
* క్రిమినల్ పాలన రాష్ట్రానికి పెనుశాపంగా మారింది
* ఈ ముఖ్యమంత్రి సారా, ఇసుక వ్యాపారి, భూ బకాసురుడు
* వైసీపీ పాలన అంతం అయితేనే రాష్ట్ర భవిష్యత్తు
* యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు మెరుగుపరుస్తాము
* చెరకు విస్తృతంగా పండే అనకాపల్లి ప్రాంతంలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు... శ్రీ మోడీ విజన్ 2047కి అనుగుణంగా అభివృద్ధి
* ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నిధులు పూర్తి స్థాయిలో వెచ్చిస్తాం
* అనకాపల్లి వారాహి విజయభేరి యాత్ర సభలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్




శతఘ్ని న్యూస్: 'వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ ను దేశానికి గంజాయి రాజధానిగా చేశారు. యువశక్తిని నిర్వీర్యం చేసేలా, యువతను గంజాయికి అలవాటు చేసేలా వైసీపీ పాలన సాగింది. ఇలాంటి వైసీపీ పాలనకు చరమగీతం పాడి, రాష్ట్రాన్ని డ్రగ్స్ క్యాపిటల్ గా మార్చిన ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ఈడ్చి రాష్ట్రం అవతల పారేస్తాం. రాష్ట్రాన్ని రక్షించుకోవడమే నా ముందున్న లక్ష్యం. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకొంటామని అనకాపల్లి నూకాలమ్మ తల్లి సాక్షిగా చెబుతున్నాను. అధికారం ఇచ్చి చూస్తే ఏ వ్యక్తి వ్యక్తిత్వం అయినా బయటపడుతుంది అంటారు. ఈ ముఖ్యమంత్రికి అధికారం ఇస్తే ఏం చేశాడో రాష్ట్ర ప్రజలకు ఈపాటికే అర్థం అయింది. అందుకే ఎన్నికలు ఎప్పుడు వస్తాయా... కూటమి ప్రభుత్వాన్ని ఎప్పుడు తెచ్చుకుందామా అనే ఆశ ప్రజల కళ్లలో కనిపిస్తుంది. అది అతి త్వరలోనే సాకారం కాబోతోంద'ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ఆదివారం అనకాపల్లిలో నిర్వహించిన వారాహి విజయభేరి యాత్ర సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. అశేష జన వాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తూ అనకాపల్లి శాసన సభ స్థానం నుంచి పోటీలో ఉన్న జనసేన అభ్యర్థి శ్రీ కొణతాల రామకృష్ణ, లోక్ సభ స్థానం నుంచి పోటీలో ఉన్న బీజేపీ అభ్యర్థి శ్రీ సి.ఎం.రమేశ్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "రాష్ట్ర భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని, రాబోయే తరం బాగుపడాలనే తపనతోనే జనసేన పార్టీ వెనక్కు తగ్గింది. ఏ పార్టీ అయినా పెరిగిన ప్రజాబలాన్ని మరింత పెంచుకొని, ఎన్నికల్లో ఎక్కువ సీట్లు అడగాలని భావిస్తుంది. జనసేన పార్టీ మాత్రం తనకు తాను తగ్గించుకొని రాష్ట్ర భవిష్యత్తు కోసం రెండు పార్టీలను కలిపి, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంది.



*** సమర్థత ఉన్న నాయకుల సమూహం జనసేన**

శ్రీ కొణతాల రామకృష్ణ గారు, శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారు వంటి అనుభవం, సమర్థత ఉన్న నాయకులు గెలిచి అసెంబ్లీలో ప్రజల కోసం మాట్లాడాలి. ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న ఇలాంటి నాయకులు అసెంబ్లీలో ప్రజల కోసం పాలసీలు తీసుకొస్తే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని బలంగా నమ్ముతున్నాను. కచ్చితంగా పూర్తి రాజకీయ అవగాహన, ప్రజల కోసం ఆలోచించే నాయకులు ఆంధ్రప్రదేశ్ బాగు కోసం నిలబడతారు. దశాబ్దకాలం పాటు ఎంతో నిబద్ధతతో పార్టీని నడిపాను. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారితో ఉన్న సాన్నిహిత్యం ఉపయోగించుకొని ఓ మంత్రి పదవి తెచ్చుకోవడం పెద్ద లెక్క కాదు. కాని ప్రజల భవిష్యత్తు కోసం బలంగా నిలబడాలనే తలంపుతోనే ముందడుగు వేశాను. 2019 ఎన్నికల ముందు అమ్మఒడి పథకం ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలో 83 లక్షల మంది పిల్లలకు పథకం వర్తించాలి. అయితే వైసీపీ ప్రభుత్వం పాలన మొదలుపెట్టాక ఇంట్లో ఒక్కరికి మాత్రమే అమ్మఒడి ఇస్తామని మాట మార్చారు. కేవలం 44 లక్షల మందే లబ్ధిదారులుగా చూపించారు. మొదటి సంవత్సరం రూ.15 వేలు అమ్మఒడి డబ్బులు వేస్తే, రెండో సంవత్సరం వేయి తగ్గించి రూ.14 వేలు వేశారు. మరో సంవత్సరం రూ.13 వేలకు తగ్గించారు. 2021–22 సంవత్సరానికి పూర్తిగా ఎగ్గొట్టారు. మొత్తం వైసీపీ పాలనలో అమ్మఒడి పథకానికి రూ.19,600 కోట్లు వెచ్చిస్తే, మద్యపాన నిషేధం అని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ పథకం "నాన్నబుడ్డి" పథకం కింద కల్తీ మద్యం అమ్మి రూ. లక్ష కోట్లు ఆర్జించింది. ఇది వైసీపీ ప్రభుత్వం చేసే న్యాయం. ఈ ముఖ్యమంత్రి సారా వ్యాపారి... ఇసుక వ్యాపారి.. భూ బకాసురుడు. అన్ని విధాలా రాష్ట్రాన్ని నాశనం చేసిన పాలకుడు.

*** అనకాపల్లి కోడిగుడ్డు**

గతంలో అనకాపల్లి బెల్లానికి ప్రపంచవ్యాప్తంగా పేరుండేది. అయితే ఇప్పుడు కోడిగుడ్డు ఫేమస్. కోడిగుడ్డు మంత్రి తన హయాంలో కట్టుకథలు చెప్పడం తప్పితే, కిలోమీటరు రోడ్డు వేయలేకపోయారు. 2018లో జనసేన పోరాట యాత్రలో భాగంగా అనకాపల్లి నియోజకవర్గంలోని తుమ్మపాల షుగర్ ఫాక్టరీకి వెళ్లాను. స్థానికులంతా షుగర్ ఫాక్టరీ తెరిపించాలని కోరారు. దీనివల్ల వారికి ఉపాధి మెరుగవుతుందని చెప్పారు. ఇప్పటి ముఖ్యమంత్రి అప్పట్లో పాదయాత్ర చేసి ఈ చక్కెర కర్మాగారాన్ని అభివృద్ధి చేస్తాను అని చెప్పాడు. అయితే పాలనలోకి వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం ఈ షుగర్ ఫాక్టరీని రూ.300 కోట్లకు రియల్ ఎస్టేట్ వారికి అమ్మేయాలని పన్నాగం పన్నింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సహకార షుగర్ ఫాక్టరీల గురించి ఆలోచిస్తాం. కచ్చితంగా వాటిని బతికించేలా, మళ్లీ లాభాల బాటలోకి తీసుకెళ్లేలా ప్రణాళికలు ఉంటాయి.

*** అనకాపల్లి బెల్లాన్ని టి.టి.డి.వాళ్ళు ఎందుకు తీసుకోవడం లేదు?**

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ఈ ప్రాంతానికి వరం. శ్రీ కొణతాల రామకృష్ణ వంటి నాయకులు ఇలాంటి గొప్ప ప్రాజెక్టు ఆవిష్కరణకు తోడ్పడ్డారు. అయితే ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేసే ఈ ప్రాజెక్టుకు వైసీపీ ప్రభుత్వం రూ.5 కోట్లు విదిల్చింది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు కనీస ఆసక్తి చూపలేదు. కూటమి ప్రభుత్వంలో నిధులు వెచ్చించి, ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేలా కృషి చేస్తాం. అనకాపల్లి బెల్లానికి గ్లోబల్ ట్యాగ్ వచ్చేలా చూస్తాం. మార్కెటింగ్ సదుపాయాలను విస్తృతం చేయడమే కాకుండా, తిరుమల శ్రీవారి ప్రసాదాలకు బెల్లం వాడేలా చర్యలుంటాయి. వైసీపీ రాక ముందు ఇక్కడి నుంచి టీటీడీ బెల్లాన్ని తీసుకొనేది. ఇప్పుడు ఎందుకు తీసుకోవడం లేదు? అనకాపల్లి బెల్లం ప్రయోజనాలను విస్తృతం చేసి, దాని ఎగుమతులు పెరిగేలా చేస్తాం. చెరకు ఎక్కువగా పండే ఈ ప్రాంతంలో ఇథనాల్ తయారీ పరిశ్రమలను ప్రోత్సహిస్తే నరేంద్ర మోడీ గారి విజన్ 2047 ప్రణాళికకు అనుగుణంగా ముందుకు వెళ్లవచ్చు. ఉపాధి అవకాశాలను సృష్టించవచ్చు. అనకాపల్లి ప్రాంతానికి కోడిగుడ్డు ప్రభుత్వం, కోడిగుడ్డు నాయకులు కావాలా..? లేక సుస్థిరమైన ప్రభుత్వం కావాలా అన్నది ప్రజలు ఆలోచించాలి.

*** ప్రజల కోసం బాధ్యతతో పని చేస్తాం**

పాలనలో జవాబుదారీతనం తీసుకురావడమే కాదు... ప్రజల కోసం ఒళ్లొంచి, బాధ్యతతో పని చేస్తాం. అధికారాన్ని బాధ్యతగా తీసుకుంటాం. ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తాం. విస్సన్నపేట ప్రాంతంలో 600 ఎకరాలకు పైగా భూములను దోచుకున్న కోడిగుడ్డు మంత్రులను చట్టం ముందు నిలబెడతాం. శ్రీ నరేంద్ర మోదీ గారి 2047 విజన్ కు తగినట్లుగా యువతలో పూర్తిస్థాయి నైపుణ్యాన్ని పెంచేందుకు తగిన విధంగా ప్రయత్నాలు చేస్తాం. యువత అభిరుచి, వారి ఆసక్తి, ప్రతిభ, సమర్థతపై సర్వే చేయించి దానికి అనుగుణంగా వారికి తగిన నైపుణ్యాలు అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉంటాయి. రాష్ట్రాన్ని స్కిల్ డవలప్మెంట్ హబ్ గా తీర్చిదిద్ది భవిష్యత్తు అవసరాలకు యువతను సంసిద్ధం చేస్తాం.

కొనసాగింపు 2వ పేజీలో...

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 08 ఏప్రిల్ 2024

ADITYA HOSPITALS
ఆదిత్య హాస్పిటల్స్
మల్టీ స్పెషాలిటీ క్లినిక్
Dr. SATHEESH KUMAR ADDANKI, MBBS, MD, DNB, FCD, PHYSICIAN & DIABETOLOGIST
Dr. VENEELA PASUPULETI, MBBS, DGO, DNB, GYNAECOLOGIST & OBSTETRICIAN
Our Services
• Specialized Diabetic Care
• Diabetic Foot /wound Care
• Pregnancy / Infertility
• Women Health Problems
• Covid Care / Home Quarantine Package
• Health Checkup / Cancer Screening
• Elderly Care / BP / Thyroid Disorders
• Asthma, Heart, Kidney & Liver Diseases
LAB / ECG / 2D ECHO / Pharmacy Services
Home Blood Sample Collection 720 720 0605
•Covid Home Quarantine Care •Online Video Consultation •For Appointments / Emergency +91 720 720 0604 / 05
TIMINGS: Mon to Sat : 9am-2pm & 5pm-9pm Sun: 10am-12pm (Appointments Only)
MIG - 281, Mahaveer Towers, Near Preeti Urology Hospital, Road No.4, KPHB, Hyderabad - 500 072



*** అనకాపల్లి సమస్యలపై ప్రధాన దృష్టి**

గత వైసీపీ హయాంలో అనకాపల్లి సమస్యలు ఏ మాత్రం తీరలేదు. కనీస సౌకర్యాలు దగ్గర నుంచి మౌలిక వసతుల ఊసే లేదు. అనకాపల్లి నూకాలమ్మ తల్లి జాతరను రాష్ట్ర పండుగగా వేడుకగా నిర్వహించే బాధ్యత తీసుకుంటాం. పిఠాపురంలో గెలిచిన తరవాత ఆ తల్లి దీవెనలు అందుకొని ప్రమాణస్వీకారానికి వెళ్తాను. ఎస్ఈజడ్ లో పని చేసేందుకు స్థానిక యువతకు నైపుణ్యం పెంచుతాం. ఇక్కడ 7 వేల మంది బీటెక్ పట్టభద్రులు ఉంటే, కేవలం 1300 మందికే ఉపాధి దక్కింది. స్థానిక యువతలో స్కిల్స్ పెంచి ఎస్ఈజడ్ లలో ఉపాధి లభించే ఏర్పాటు చేస్తాం. శారదా నది తీరాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. సహకార విద్యుత్ సంస్థలను మళ్లీ స్వతంత్రంగా తీర్చిదిద్దుతాం. ఉద్యోగాల పేరుతో రూ.కోట్లు కొల్లగొట్టిన వారిని వదిలేది లేదు. బొజ్జన్నకొండను బుద్దిస్ట్ సర్క్యూట్ గా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దవచ్చు. దానిపై ప్రణాళికలు రూపొందిస్తాం. టిడ్కో ఇళ్లు స్థానిక లబ్దిదారులకు పంచేలా చూస్తాం. డంపింగ్ యార్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం ఆలోచిస్తున్నాం. స్థానిక ఆస్పత్రి నుంచి రోజూ వైజాగ్ కు రిఫరల్స్ లేకుండా ఈ ఆస్పత్రి సమస్యలను పూర్తిగా తొలగించే బాధ్యత తీసుకుంటాం. వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ భవనాలను తాకట్టు పెట్టడం తప్ప కొత్త భవనాలను కట్టింది లేదు. కూటమి ప్రభుత్వంలో కొత్త జిల్లాల్లో అద్దె భవనాలు లేకుండా, శాశ్వత భవనాలను కట్టేలా చొరవ తీసుకుంటాం. కశింకోటలో శారద నదిపై వంతెన మధ్యలోనే ఆగిపోయింది. వంతెన పూర్తి చేశాకే ఓట్లు అడుగుతానని కోడుగుడ్డు మంత్రి అప్పట్లో చెప్పారు. ఇప్పుడు వైసీపీ వాళ్ళు ఓట్లు అడగడానికి వస్తే... వంతెన సంగతి ఏంటని నిలదీయండి. ల్యాండ్ పూలింగ్ పేరిట పేదల భూములు సేకరించారు. వారికి సరైన నష్టపరిహారం ఇప్పటి వరకు ఇవ్వలేదు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం. కొణతాల గారు మంత్రిగా ఉన్న సమయంలో సంతోషిమాత ఆలయం వద్ద రైతు బజారు ఏర్పాటు చేశారు. దానిని వైసీపీ ప్రభుత్వం వినియోగంలోకి తీసుకురాలేకపోయింది. దానిని పునరుద్ధరించడంతో కొత్త రైతు బజారును ఏర్పాటు చేస్తాం. ఆసియాలో బెల్లం ఎగుమతులకు అనకాపల్లి ఫేమస్. కానీ.. ఇప్పుడు సంక్షోభం వైపు నడుస్తోంది. అనకాపల్లి బెల్లానికి పూర్వవైభవం తీసుకొస్తాం. అన్నమయ్య ఉద్యానవనం, పరమేశ్వరి, గాంధీనగర్, రఘురాం కాలనీల్లో ఉద్యానవనాలు, పార్కులను నిర్మిస్తాం. యువత కోసం ప్రత్యేక క్రీడా స్థలాలు, పెద్దలకు వాకింగ్ ట్రాక్ లు నిర్మిస్తాం. టీటీడీ ఆధ్వర్యంలో కళ్యాణమండపం నిర్మిస్తాం. వైసీపీ ప్రభుత్వ హయంలో అన్ని అర్హతలు ఉన్న పెన్షన్లు, రేషన్ కార్డులు తీసేశారు. అవన్నీ పునరుద్ధరిస్తాం. అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మిస్తాం. పూడిమడక, చోడవరం రహదారులతో పాటు అంతర్గత రహదారులు అన్ని పెద్ద పెద్ద గుంతలతో ఛిద్రంగా మారాయి. వాటన్నింటికి మరమ్మతులు చేస్తాం. అక్రమ మైనింగ్ కు అనకాపల్లి నియోజకవర్గం అడ్డాగా మారింది. అనకాపల్లి ఏడీ పరిధిలో వందల క్వారీలు ఉండగా పదుల సంఖ్యలో క్వారీలకు మాత్రమే పర్యావరణ అనుమతులు ఉన్నాయి. ఈ అక్రమ క్వారీలన్ని స్థానిక నాయకుల కనుసన్నల్లో నడుస్తున్నాయి. అక్రమ క్వారీల వల్ల స్థానిక ప్రజల్లో కిడ్నీ సమస్యలు తలెత్తున్నాయి. వాటన్నింటిని అధికారంలోకి రాగానే మూసేస్తాం.

*** 25 వేల కిలోల డ్రగ్స్ పాలకుల ప్రమేయం లేకుండా వచ్చాయా..?**

ఇటీవల విశాఖ పోర్టులో బయటపడిన 25 వేల కిలోల డ్రగ్స్ వైసీపీ పాలకులకు తెలియకుండా, ప్రమేయం లేకుండా వచ్చే అవకాశం లేదు. వైసీపీ పాలన మొదలయ్యాక రాష్ట్రం పూర్తిగా డ్రగ్స్ తో నిండిపోయింది. ఇలాంటి క్రిమినల్ ప్రభుత్వం వద్దు అనే – ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా తగిన విధంగా కూటమితో ముందడుగు వేశాను. ఆంధ్రప్రదేశ్ ను మళ్లీ పూర్తిస్థాయి కట్టుదిట్టమైన రాష్ట్రంగా, శాంతిభద్రతలు చక్కగా అమలు అయ్యేలా తగిన బాధ్యతను తీసుకుంటాం. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ను సాధిస్తాం. సీపీఎస్ రద్దు కోసం ప్రభుత్వ ఉద్యోగులు మా కూటమి ప్రభుత్వ ప్రణాళికను అడుగుతున్నారు. కచ్చితంగా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోగా సీపీఎస్ రద్దు విషయంలో తగిన నిర్ణయం తీసుకుంటాం. మేధావులతో, నిపుణులతో చర్చించి ఉద్యోగులకు అనుకూలమైన నిర్ణయం తీసుకుంటామని ఓ ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా మాట ఇస్తున్నాను.

*** అవినీతిలో అధినేతను మించాడు**

వైసీపీ అధినాయకుడే అవినీతిపరుడు అనుకుంటే... ఈ కోడిగుడ్డు నాయకుడు అవినీతిలో వాళ్ల అధినాయకుడినే మించిపోయాడు. ఈయన అవినీతిని చూసి వాళ్ల నాయకుడే ఇక్కడ టికెట్ కూడా కేటాయించలేకపోయాడు. కొండల్ని కొల్లగొట్టి మట్టి, కంకర అమ్ముకోవడంలో సిద్ధహస్తుడు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి కమీషన్లు మింగడంలో ఈయన అనుచరులు దిట్ట. కశింకోట మండలంలో విస్సన్నపేట గ్రామంలో తన బినామీలతో వందల ఎకరాలను కాజేశాడనే ఆరోపణలు ఉన్నాయి. అర్హతకు సంబంధం లేకుండా పదుల సంఖ్యలో యువకుల దగ్గర రూ. 6 లక్షల చొప్పున తీసుకొని గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ(ఆర్ఈసీఎస్)లో ఉద్యోగాలు ఇప్పించారనే ఆరోపణలు ఉన్నాయి. కోవిడ్ సమయంలో రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి బంజర భూములను జిరాయితీ భూములుగా మార్చేసి అమ్మేశారు. జాతీయ రహదారికి పక్కన ఉన్న గ్రామాల్లో ఇనాం భూములు, అసైన్డ్ భూములను దోచేశారు. జగనన్న కాలనీల కోసమని రైతుల దగ్గర తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసి వాటిని అధిక ధరలకు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. మంత్రి అనుచరులు చాలా మంది క్రికెట్ బెట్టింగ్, మైనింగ్ మాఫియాకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముందుగా మంత్రి గారి బినామీల భరతం పడతాం. ప్రజల వద్ద దోచుకున్న సొత్తును చివరి రూపాయితో సహా కక్కిస్తాం.

*** పోలవరం గురించి అడిగితే రోడ్డు మీద డ్యాన్సులు వేస్తాడు**

ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి పోలవరం. సంబంధిత మంత్రి గారికి దాని గురించి మాట్లాడే సత్తా, సమర్థత లేదు. డ్యాన్సులు చేయమంటే మాత్రం రోడ్ల మీద డ్యాన్సులు కడతాడు. కేంద్రం సహాయ సహకారాలతోనే పోలవరం సాధ్యమవుతుంది. అందుకే అనకాపల్లి పార్లమెంట్ సీటు మొదట జనసేనకు కేటాయించినా... బీజేపీ అడగడంతో త్యాగం చేశాం. బీజేపీ తరఫున సీఎం రమేష్ గారు ఇక్కడ నుంచి పోటీ చేస్తున్నారు. వారిని గెలిపిద్దాం. ఆయన మన గొంతును బలంగా పార్లమెంటులో వినిపించేలా చేద్దాం. వైసీపీ నాయకుల్లా మేము పోలవరాన్ని రెండు నెలల్లో పూర్తి చేస్తాం... మూడు నెలల్లో పూర్తి చేస్తాం అని చెప్పము. సాధ్యమైనంత తక్కువ కాలంలో పూర్తయ్యేలా కృషి చేస్తాం. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ ప్రజల భావోద్వేగాలతో ముడిపడింది. దీన్ని ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకుందాం. కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు అన్ని బలంగా నిలబడితే ప్రైవేటీకరణ కాకుండా కాపాడే బాధ్యత తీసుకుంటాం. ఇక్కడ నుంచి సీఎం రమేష్ గారిని గెలిపించుకుంటే ఆయన జాతీయ నాయకులతో మాట్లాడి సొంత గనులను కేటాయించేలా చేస్తారు. కూటమి తాలుకా లక్ష్యం, కోరిక కూడా అదే. కచ్చితంగా ప్రజాభివృద్ధి పాలనకు కూటమి ప్రభుత్వంలో ముందడుగు పడుతుంది. కూటమిని ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలి. జనసేన పార్టీకి 50 స్థానాల్లో పోటీ చేసే సత్తా ఉన్నా 21 స్థానాలు మాత్రమే తీసుకున్నాం. తీసుకున్న 21 స్థానాల్లో కూడా బలమైన నాయకులను పోటీకి పెట్టాం. ఒక్కో నాయకుడు అసెంబ్లీని గడగడలాడించే నాయకుడు. అనకాపల్లి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న శ్రీ కొణతాల రామకృష్ణ గారు అలాంటి నాయకుడే. అలాంటి నాయకులను గెలిపిస్తే ఉత్తరాంధ్ర గళాన్ని అసెంబ్లీలో బలంగా వినిపించగలరు. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా కూటమి తమ అభ్యర్థులను నిలబెడుతోంది. వారిని గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్ ను రక్షించే బాధ్యత, అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకుంటాము. పిఠాపురంలో గెలిచిన తరవాత, ప్రమాణ స్వీకారానికి ముందు నూకాలమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకుని వెళ్తాను. రాజకీయాల్లో జవాబుదారీతనం తీసుకొస్తాను. కూటమి ప్రజలకు జవాబుదారీ గా ఉంటుంది" అన్నారు.




## నా అంటూనే వెన్నుపోటు పొడిచిన జగన్

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నా ఎస్సీలు నా, బీసీలు అంటూనే వారి సబ్ ప్లాన్ నిధులను మొత్తం దండుకుని వారిని వెన్నుపోటు పొడిచిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తాడేపల్లిగూడెం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని జనసేన కార్యాలయం వద్ద బొలిశెట్టి సమక్షంలో రాకూరి గణేష్, తాడేపల్లి కిషోర్ల ఆధ్వర్యంలో ఎస్సీ యువకులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ వైసిపి పాలనలో ఎస్సీలను నిలువునా మోసం చేశాడని ఆయన పాలనపై ప్రశ్నించిన వారిని చంపేందుకు కూడా వెనకాడ లేదన్నారు. డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగినందుకు మానసిక ఒత్తిడి చేసి చంపిన వైసిపి వాళ్లు కాదా ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ని చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబుని శిక్షించకుండగా పార్టీలోనే ఉంచడం జగన్మోహన్ రెడ్డి నైజం సుకాలి ప్రీతి తల్లి ఆవేదనని పట్టించుకోని ప్రభుత్వం ఈరోజు దళితుల పార్టీ అని చెప్పుకోవడం శోధనీయం జనసేన పై ఉన్న అభిమానం, తనపై ఉన్న నమ్మకంతో జనసేన పార్టీలో చేరుతున్న ప్రతి ఎస్సీ ఎస్టీ సోదరులకి జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు . తాను అధికారంలో లేకపోయినా ఈ ఐదేళ్లు అవసరమైన వారికి తోడుగా నిలిచానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 08 ఏప్రిల్ 2024




## జన సాగరమైన అనకాపల్లి పుర వీధులు

* బ్రహ్మరథం పట్టిన జనం
* జనసేనానికి అడుగడుగునా అపూర్వ స్వాగతం
* కోలాటాలు, హారతులతో ఆడపడుచుల ఆత్మీయ ఆహ్వానం
* జన సైనికులు, వీర మహిళలు, టీడీపీ, బీజేపీ శ్రేణులతో కిక్కిరిసిన అనకాపల్లి
* రెండు కిలోమీటర్ల మేర శ్రీ పవన్ కళ్యాణ్ రోడ్ షో
* వారాహి నుంచి విజయనాదం చేసిన జనసేన అధినేత
* బైబై వైసీపీ అంటూ నినదించిన అనకాపల్లి ప్రజానీకం

శతఘ్ని న్యూస్: అనకాపల్లి పట్టణం జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని జయ జయ ధ్వానాలతో స్వాగతించింది. ఆడపడుచుల హారతులు, జన సైనికుల జేజేలతో పులకరించింది. వారాహి విజయభేరీ యాత్ర డప్పు చప్పుళ్లు, వీర మహిళల కేరింతలు, ఆడపడుచుల కోలాటాల మధ్య సుమారు గంటన్నర పాటు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పురవీధుల్లో రోడ్ షో నిర్వహించారు. జాతీయ రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ నుంచి నెహ్రూ చౌక్ వరకు రెండు కిలోమీటర్ల మేర అనకాపల్లి వీధులు వారాహి విజయ భేరీ సభకు తరలివచ్చిన జనంతో నిండిపోయాయి. వారాహి ధారియై శ్రీ పవన్ కళ్యాణ్ గారు కిక్కిరిసిన జనసందోహం సాక్షిగా విజయనాదం చేశారు. ఎన్నికల ప్రచార యాత్ర వారాహి విజయభేరీ సభ కోసం ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ కు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేరుకున్నారు. హెలీప్యాడ్ వద్ద అనకాపల్లి అసెంబ్లీ జనసేన అభ్యర్థి శ్రీ కొణతాల రామకృష్ణ, పార్లమెంటు బీజేపీ అభ్యర్థి శ్రీ సీఎం రమేష్, ఎమ్మెల్సీ శ్రీ బుద్ధా నాగ జగదీశ్వరరావు, మాజీ మంత్రి శ్రీ దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్యే శ్రీ పీలా గోవింద్ తదితరులు స్వాగతం పలికారు. అక్కడ మూడు పార్టీల నాయకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు హెలీప్యాడ్ నుంచి భారీ ర్యాలీగా వారాహి విజయభేరీ సభా వేదిక వద్దకు బయలుదేరారు. వాహనంపైకి ఎక్కిన వెంటనే ఏటికొప్పాక కొయ్యబొమ్మల కళాకారులు ఆయనకు ప్రత్యేకంగా రూపొందించిన కొయ్య బొమ్మను బహూకరించారు. డైట్ కళాశాల సమీపంలోని లే అవుట్ నుంచి రింగు రోడ్డులోని ఎన్టీఆర్ కూడలి, చేపల బజారు, చిన్న నాలుగు రోడ్ల కూడలి, కన్యకాపరమేశ్వరి జంక్షన్, వేల్పుల వీధి మీదుగా రోడ్ షో నిర్వహించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మద్దతుగా ప్రతి కూడలిలో వేలాది మంది జనసైనికులు, మహిళలు, పట్టణ ప్రజలు హారతులు పట్టారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారిని స్వాగతిస్తూ పూల వర్షం కురిపించారు. దారిపొడుగునా జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపిస్తామంటూ ప్రజలు స్వచ్ఛందంగా గాజు గ్లాసు గుర్తును ప్రదర్శించారు. ఆడపడుచుల హారతులు స్వీకరిస్తూ, తన కోసం తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తూ, అభివాదం చేస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు సాగారు. మహిళలు ప్రత్యేక సంప్రదాయ వస్త్రధారణలో కోలాటాలు ఆడుతూ యాత్ర ఆద్యంతం సందడి చేశారు. అనకాపల్లి పుర ప్రజానీకం హల్లో ఏపీ.. బైబై వైసీపీ అంటూ నినదించింది. వారాహి విజయభేరీ యాత్రకు వచ్చిన అద్భుత స్పందనతో కూటమి అభ్యర్థులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొంది.

* అనకాపల్లి నూకాలమ్మ తల్లిని తలచుకొని సభను ప్రారంభించారు

శ్రీ పవన్ కళ్యాణ్ గారు అనకాపల్లి అభివృద్ధి ప్రణాళికతో వరాల జల్లులు కురిపించారు. అసెంబ్లీ, లోక్ సభ అభ్యర్థులను గెలిపించాలంటూ గాజుగ్లాజు, కమలం గుర్తులను ప్రదర్శించారు. హెలీ ప్యాడ్ నుంచి బయలుదేరిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి సమస్యలు చెప్పుకొనేందుకు వివిధ వర్గాల ప్రజలు ప్ల కార్డులతో పోటీపడ్డారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలంటూ విశాఖ ఉక్కు పరిశ్రమ ఉద్యోగులు ప్లకార్డులు ప్రదర్శించారు. సీపీఎస్ అంశం మీద, తుమ్మపాల చక్కెర కర్మాగారం సమస్యలపై గళం విప్పాలని పలువురు రైతులు, ఉద్యోగులు కోరారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ రెండు అంశాల మీద వారాహి విజయ భేరీ సభలో స్పందించారు. సభలో జనసేన అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి శ్రీ కొణతాల రామకృష్ణ, కూటమి పార్లమెంటు అభ్యర్థి శ్రీ సీఎం రమేష్, టీడీపీ నాయకులు శ్రీ పీలా గోవిందు, జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్సీ శ్రీ నాగ జగదీశ్వర రావు, బీజేపీ నేత శ్రీ పరమేశ్వర రావు పాల్గొన్నారు.

## ఒట్టూరు గ్రామ జనసేన నాయకులు, జనసైనికులతో సమావేశమైన అళహరి సుధాకర్

శతఘ్ని న్యూస్: కావలి నియోజకవర్గం: రూరల్ మండలం, ఓట్టూరు గ్రామ జనసేన నాయకులు, జనసైనికులతో కావలి నియోజకవర్గ ఇంఛార్జి అళహరి సుధాకర్, రూరల్ అధ్యక్షుడు, గుడిపల్లి వెంకయ్య అధ్యక్షతన శ్రీను ఆధ్వర్యములో సమావేశమై పార్టీ బలోపేతానికి రాబోయే రోజుల్లో తీసుకోవలసిన చర్యల గురించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు నిస్వార్ధముగా కేవలము రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా జనసేన, టీడీపి, బీజేపీ కలవడానికి మన పార్టీ సీట్లను త్యాగము చేస్తే ఉమ్మడి అభ్యర్ధిగా ఈ రోజు కావలి టికెట్టు టీడీపీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి కి ఇవ్వడము జరిగిందని, కావలిలో జనసేన ఓటింగ్ చాలా బలంగా ఉందని, మీలో చాలా మంది యువతకు ఈ రోజు ఎన్నో వేల ఓటింగ్ వచ్చిందని ఎంతంటే మన ఓటింగ్ లేకపోతే ఉమ్మడి టీడీపి అభ్యర్ధి గెలవలేనఒత అని అన్నారు. ఎన్నో కోట్లు సంపాదిఒచగల సత్తా ఉన్నా కేవలము మనకోసం మన పిల్లల భవిష్యత్తు కోసం ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్న ఒకే ఒక్క సంకల్పంతో ఎన్ డి ఏలో టీడీపి చేరేలా చేసి మూడు పార్టీలు కలిసి ఉమ్మడిగా పోటీ చేసేలా కృషిచేసిన మహనీయుడు మన పవన్ కళ్యాణ్ అని అలాంటి పార్టీని కానీ, పార్టీ కోసం నిస్వార్ధంగా పనిచేసిన నాయకులను, పవన్ కళ్యాణ్ గారినీ కానీ విస్మరిఒచి ఎలక్షన్స్ కు వెళితే పవన్ కళ్యాణ్ గారి అభిమానులు, జనసైకుల ఆత్మాభిమానం దెబ్బతినే ప్రమాదము ఉందని, నేను పవన్ కళ్యాణ్ గారి ఆదేశానుసారం గత 5సం.లు గా కావలిలో పనిచేసుకుంటూ వెళుతున్నానని అదే క్రమములో ఉమ్మడి అభ్యర్ధికి మద్దతు తెలిపుతూ కావలి నియోజకవర్గంలో టీడీపి అభ్యర్ధి గుర్తు సైకిల్ మీదే ఓటువేసి గెలిపించవలసినదిగా ఈ ఒట్టూరు గ్రామ జనసైనికులతో కలిసి ప్రచారం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమములో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అద్యక్షుడు ఆలా శ్రీనాథ్, కృష్ణయ్య, నాగరాజు, నాయుడు భాస్కర్, అప్పనగిరి వెంకటరావు, చాపల హరికృష్ణ, విన్నీ బాబు, రసాని నాగార్జున, నవీన్, వంశీ, శశి, చందు, పవన్, కౌశిక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండగా జనసేన



శతఘ్ని న్యూస్: తుని నియోజకవర్గం: కోటనందూరు మండలం, పాతకొట్టాం పంచాయతీ, కే ఎస్ కొత్తూరు గ్రామంలో కొరుప్రోలు జానకమ్మ, బాబ్జి దంపతుల తాటాకిల్లు షార్ట్ సర్క్యూట్ సంభవించి ఏప్రిల్ 5 శుక్రవారం అగ్ని ప్రమాదానికి గురై వారి తాటాకిల్లు దగ్ధమైంది. వారికి తక్షణ సహాయం కింద జనసేన పార్టీ తరపు నుంచి వారికి సహాయం అందించాలని ఒక సహృదయంతో మా అధినేత పవన్ కళ్యాణ్ గారు, మరియు మా జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకుంటూ.. వారికి తక్షణ సహాయం కింద కోటనందూరు మండల వైస్ ప్రెసిడెంట్ అల్లు లవరాజు గారి ఆధ్వర్యంలో, కోటనందూరు మండల ప్రెసిడెంట్ పెదపాత్రుని శ్రీనివాస్ గారు అధ్యక్షతన, తుని నియోజకవర్గ జనసేన నాయకులు అంకారెడ్డి రాజా శేషు, కోటనందూరు మండల వైస్ ప్రెసిడెంట్ నక్క రామకృష్ణ గారు, మండల సంయుక్త కార్యదర్శి, లగుడు నాగేశ్వరరావు గారు, చిటెకెల అప్పలనాయుడు గారి సతీమణి, సత్యవేణి, పాత కొట్టం జనసేన నాయకులు అడపా వీర కృష్ణ, కే.ఎస్ కొత్తూరు గ్రామ ఉపాధ్యక్షులు గాడి నాగేశ్వరరావు, యడ్ల శ్రీను, గాడి కృష్ణ, గాడి రాజేంద్ర, లగుడు మణికంఠ వారి సమక్షంలో 21500 నగదు మరియు 50 కేజీలు రైసు ఆందించారు.

## విజయ రత్నం కుటుంబ సభ్యులను పరామర్శించిన బొంతు రాజేశ్వరరావు




శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, సఖినేటిపల్లి మండలం మోరి గ్రామంలో అకాల మరణం చెందిన హెడ్ కానిస్టేబుల్ కీ.శే ఓగూరి విజయ రత్నం చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు, రామరాజు లంక సర్పంచ్ కాకర శ్రీనివాసరావు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 08 ఏప్రిల్ 2024







## ఇంటింటికీ జనసేన-తెలుగుదేశం-బీజేపీ త్రిశూల వ్యూహం



**మూడు మండలాల్లో ఒకేసారి ముగ్గురితో కూటమి గెలుపు కోసం ప్రచారం**

**నియోజకవర్గంలో బత్తులకు బ్రహ్మరధం పడుతున్న ప్రజలు**

**దివాన్ చెరువు గ్రామంలో భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు**

శతఘ్ని న్యూస్:రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామంలో, ప్రతీ ఇంటికీ తిరుగుతూ.. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రజా పరిపాలన తీసుకురావడానికి.. మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన – తెలుగుదేశం-బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గారిని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్ధించిన జనసేన పార్టీ మహిళా సాధికార కమిటీ కో – ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో జనసేన– తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజానగరం నియోజకవర్గంలో పలు కుటుంబాలను పరామర్శించిన బత్తుల






శతఘ్ని న్యూస్: రాజానగరం మండలం, పరిజల్లిపేట గ్రామంలో పరిమి ఈశ్వర్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి "బత్తుల వెంకటలక్ష్మి". అనంతరం రాజానగరం మండలం, పరిజల్లిపేట గ్రామం లో చిక్కిరెడ్డి సాయిబాబా గారికి కంటికి గాయం అయిందని స్థానిక నేతలు ద్వారా తెలుసుకుని వారిని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించారు. రాజానగరం మండలం, పరిజల్లిపేట గ్రామంలో నాతిపాం చక్రవర్తి అమ్మ కీ|శే| బూరమ్మ ఇటీవల స్వర్గస్తులైన విషయం స్థానిక నేతల ద్వారా తెలుసుకుని వారిని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి వెంకటలక్ష్మి పరామర్శించారు. అనంతరం రాజానగరం మండలం, తోకాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవన నరసన్న బంధువులు కీ|శే గండి సుబ్బారావు (పెత్తందారు) ఇటీవల స్వర్గస్తులైన విషయం స్థానిక నేతల ద్వారా తెలుసుకుని వారిని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి వెంకటలక్ష్మి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన చలివేంద్రం ప్రారంభం




శతఘ్ని న్యూస్: కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గ జనసేన నాయకులు కల్లూరు మండల అధ్యక్షుడు వై బజారీ ఆధ్వర్యంలో చిన్నటేకూరు శ్రీ శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులతో జనసేన చలివేంద్రమును జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా బజారి మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజల దాహం తీర్చేందుకు గత 10 సంవత్సరముల నుండి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 20 గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు కలుస్తున్నారని మధ్యాహ్నా సమయంలో నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీంతో ఉచితంగా చలివేంద్రం ప్రారంభించామన్నారు. వారంలో ఒకరోజు మజ్జిగ మరొక రోజు బెల్లం పానకం మిగతా రోజులు మినరల్ వాటర్ అందుబాటులో ఉంచుతామని, అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు వెంకటసుబ్బయ్య సార్, (మత్స్యకార విభాగ కమిటీ రాష్ట్ర కార్యదర్శి) తెలుగు గోవిందరాజు, సి.హుస్సేన్ పవర్ (కర్నూలు జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యుడు) నియోజకవర్గ జనసేన నాయకులు బి.సుధాకర్, షబ్బీర్, నాగేష్, భాస్కర్, అంజి, శివ, సలాం, రాజు, వరప్రసాద్, సి. మంజు, రాజేంద్ర, రవి, రంగస్వామి, ఎల్లా రాముడు, బి.అంజి, జి.శివ, తిమ్మరాజు, ఎన్న్ శివ నబిసాబ్, ఖాజావలి, మాధవయ్య మరియు గ్రామ జనసైనికులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## రాధేయపాలెంలో జనసేన ఆత్మీయ కలయిక

శతఘ్ని న్యూస్: రాజానగరం: రాధేయపాలెంలో జనసేన ఆత్మీయ కలయిక రాజానగరం ఉమ్మడి అభ్యర్థి బత్తుల బాలరామకృష్ణ ఆధ్వర్యంలో చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ముఖ్య నాయకులు, కంటే దొరబాబు, మల్లిడి త్రినాథ రెడ్డి, గుబ్బల చంద్రరావు, పాతురి బాబీ, వాసంశెట్టి సత్యనారాయణ, గుత్తుల గోవిందు, గోసాల ఆనందరావు, గోసాల చక్రవర్తి, గోసాల పండు, లంజపిల్లి బాపిరాజు, పలివెల శివ, లంజపిల్లి గోవిందు, తన్నీరు సత్తిబాబు, తదితర తెలుగుదేశం కార్యకర్తలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ సామజికవర్గం నుండి జనసేన పార్టీ లోకి చేరికల కార్యక్రమం జరిగింది.



## చంద్రబాబుతో సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఘంటసాల వెంకటలక్ష్మి




శతఘ్ని న్యూస్: దెందులూరు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ గెలుపుకి అనుసరించాల్సిన వ్యూహాలపై మరియు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ జనసేన, బిజెపి నాయకులని, కార్యకర్తలని ఏ విధంగా కలుపుకుని నియోజవర్గంలో ముందుకు వెళ్తున్నారు అనే విషయాలపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నల్లజర్ల లో జరిపిన సమీక్షా సమావేశంలో చంద్రబాబు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ కార్యదర్శి, దెందులూరు నియోజకవర్గ సమన్వయకర్త ఘంటసాల వెంకటలక్ష్మి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు దెందులూరు నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితులని వెంకటలక్ష్మిని అడిగి తెలుసుకొని, కూటమిలో ఉన్న మిగిలిన పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఎలాంటి బేశజాలకు పోకుండా, వారిని గౌరవిస్తూ, అవసరమైతే ఒక మెట్టు దిగి అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లాలని, అప్పుడే మిగిలిన పార్టీల ఓట్లు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కి బదిలీ అయ్యి గెలుపుకి అవకాశం ఉంటుందని అన్నారు. వెంకటలక్ష్మి కూడా దెందులూరు నియోజకవర్గ తాజా రాజకీయ పరిస్థితులని, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ జనసేన పార్టీ నాయకులను, కార్యకర్తలను ఏ విధంగా కలుపుకుని ముందుకు వెళ్తున్నారు అనే విషయాలని చంద్రబాబుకి వివరించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో దెందులూరు నియోజకవర్గానికి చెందిన బిజెపి కన్వీనర్ గుమ్మడి చైతన్య, టిడిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 08 ఏప్రిల్ 2024


## దుర్గాడ గ్రామంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం: గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామానికి చెందిన జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పిఠాపురం శాసనసభ నియోజకవర్గం నుండి జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల ఉమ్మడికూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న కొణిదల పవన్ కళ్యాణ్ గారికి, కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మిడికూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ కి మద్దతుగా దుర్గాడ గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా దుర్గాడ గ్రామ జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసైనికులు దుర్గాడ గ్రామంలో గల 4 ఎంపీటీసీ నియోజకవర్గాల పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని గెలిపించుకొంటే పిఠాపురం నియోజవర్గాన్ని ఎలా అభివృద్ధి చేసుకొవచ్చో ఓటర్లు కు తెలియజేశారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో దుర్గాడ గ్రామ ఓటర్లులను తమకు గల 2 ఓట్లును గాజుగ్లాసు గుర్తులు పై వేసి పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యునిగా కొణిదల పవన్ కళ్యాణ్ గారిని, కాకినాడ పార్లమెంట్ సభ్యునిగా తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించమని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ వ్యక్తిగతంగా ప్రతి వాటరు ని కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జ్యోతుల శ్రీనివాసు, ఇంటి వీరబాబు, గొల్లపల్లి శివబాబు, మొగిలి శ్రీను, శాఖ సురేష్, రావుల వీరభద్రరావు, వట్టురి శ్రీను కోలా రమణ, వెలుగుల సత్యనారాయణ, రావుల తాతారావు, మేడిబోయిన సత్యనారాయణ, పోలం త్రిమూర్తులు, సఖినాల రాంబాబు, చేశెట్టి భద్రం, జ్యోతుల గోపి, దడాల రాజు, మంతిన గణేష్, అయినవిల్లి శ్రీను, కాపారపు వెంకటరమణ, సాదనాల చంటిరాము, బండిబుజ్జి {అప్పారావు}, మేడిబోయిన శ్రీను, కొప్పల చక్రధర్, కొసిరెడ్డి ఆదినారాయణ, ఇంటి తమ్మారావు, సాదనాల స్వామి, యండపల్లి నరేష్, పసగడుల నాగు, తెప్పల బెన్నయ్య, విప్పర్తి శ్రీను, వర్రే కాశీ, అయినవిల్లి పెద్ద బుజ్జి, సూర్యచంద్ర, మాణిక్యం రామకృష్ణ, కాకినాడ శివ, వట్టూరి సత్తిబాబు, వీరబాబు ఉయ్యూరు సత్తిబాబు, అయినవిల్లి అప్పారావు, బెన్నయ్య, అయినవిల్లి చిన్న రాజా, నేమాల కన్నయ్య తదితరుల పాల్గొన్నారు.


## సమన్వయంతో ముందుకు వెళ్దాం కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్: జనసేన పార్టీ శ్రేణులు ఆదివారం అశోక్ నగర్ ఫంక్షన్ హాలులో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షుడు జయరామి రెడ్డి, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు గుండాల మురళి మాట్లాడుతూ పొత్తులో భాగంగా జనసేన పార్టీ అనంతపురం అర్బన్ టికెన్ జనసేనకే కేటాయిస్తారని మనమందరం ఆశించామని, చివరి నిమిషంలో పొత్తుల ఎత్తుగడలలో బాగంగా టీడీపీ పార్టీకి కేటాయించారని. మనకందరికి జనసేనకే టికెట్ రాలేదని కాసింత అసంతృప్తి ఉన్నప్పటికీ మన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి మాటే మనకు శిరోధార్యమని మనమందరం సమన్వయంతో ముందుకువెళ్లి శక్తివంచన లేకుండా కృషి చేసి కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ ని ఘనమైన మెజారిటీతో గెలిపించు కుందామని మనందరి ఏకైక లక్ష్యం ఆశయం అవినీతి అరాచక వైకాపా ప్రభుత్వాన్ని గద్దెదించి ఆంధ్ర ప్రదేశ్ ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దు కుందామని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయం చాలా గొప్పదని కూటమి అధికారంలోకి వచ్చేందుకు జనసేన పార్టీ ముఖ్య భూమిక పోషిస్తుందని అర్బన్ నియోజకవర్గంలో జనసేన శ్రేణులతో మమేకమై ప్రచారం చేస్తూ అనంత వెంకటరామిరెడ్డిని ఓడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి అంగడి చలపతి, ఎన్నికల నిర్వహణ రాయలసీమ కన్వీనర్ గల్లా హర్ష, జిల్లా కమిటీ సభ్యులు సంజీవ రాయుడు,కొన చంద్ర, జయమ్మ, నగర కమిటీ సభ్యులు జక్కిరెడ్డి ఆదినారాయణ, రోళ్ళ భాస్కర్, పెండ్యాల చక్రపాణి, కమతం వెంకట నారాయణ, ధారాజ్ బాషా, చోటు, విశ్వనాథ్, అంజి, హరి, వీరమహిళలు చంద్రకళ, గురు లక్ష్మి, పేరూరు మహాలక్ష్మి, అనసుయ, మధులిత, విజయ, కావేరి, యమున, గంగావతి, మునెమ్మ, జమున, ఎల్లమ్మ, కార్యనిర్వణ కమిటీ సభ్యులు రమణ, దేవన సంతోష్, మధు, చిన్న, వెంకటేష్ తదితరులు పార్గినడం జరిగింది.

## ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీలో భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: ఆత్మకూరు నియోజకవర్గం: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సమీక్షంలో చేతుల మీద ఆత్మకూరు నియోజవర్గ జనసేన పార్టీ ఉపాధ్యక్షులు & ఆత్మకూరు నియోజవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో సంగం మండలంలోని ఓడ్ హౌస్ పేట, సంగం, గాంధీ జనసంఘం, కోలగట్ల, మ(రిపాడు పలు గ్రామాలలో నుంచి 50 మంది జనసేన పార్టీలో చేరడం జరిగినది. జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు సంగం మండలంలో గత ఐదు సంవత్సరాల నుంచి దాడి భాను కిరణ్ గారి నాయకత్వంలో సంగం జనసేన పార్టీ సీనియర్ నాయకులను మరియు కార్యకర్తలను పవన్ కళ్యాణ్ గారి అభిమానులను కలుపుకొని అనేక కార్యక్రమాలు, సంఘం మండల జనసేన పార్టీలో చేరికలు, మూడు విడతల్లో గాను ఆత్మకూరు నియోజవర్గం మొత్తం మీద సంగం మండలంలో గాను ఎక్కువ క్రియాశీలక సభ్యత్వాలు చేసిన వ్యక్తి దాడి భాను కిరణ్ గారు మాత్రమే సంగం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజలసమస్యల పట్ల పోరాటాలు, అక్రమ ఇసుక రవాణా మీద పోరాటాలు, సంగం మండలంలోని అన్ని గ్రామా పంచాయతీలో విడతల వారీగా నిరుపేద కుటుంబాలకు నిత్య సరుకులు పంపిణీ మరియు పార్టీ కార్యక్రమాలు జండా ఆవిష్కరణ, సంఘం మండల పరిధిలో చలివేంద్రఒ, మరెన్నో సేవా కార్యక్రమాలు సంఘం మండల పరిధిలో చేయడం ద్వారా చేసిన కార్యక్రమాలను గుర్తుపెట్టుకొని పలు గ్రామాల నుంచి దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో 50 మంది జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ చేతుల మీద పార్టీ కండువా, జనసేన తీర్థం పుచ్చుకున్న 50 మంది యువకులు. రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో జనసేన, టిడిపి, బిజెపి పొత్తులో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి గారిని మరియు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని గెలిపించుకోవాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సంఘం మండల ఉపాధ్యక్షులు చల్లా రవిచంద్ర, జనసేన పార్టీ సంఘం మండల సీనియర్ నాయకులు & సంగం మండల చిరంజీవి యువత అధ్యక్షులు అత్తిపాటి కృష్ణ మోహన్, సంగం జనసేన పార్టీ సీనియర్ నాయకులు యమల రాజా, సంగం జనసేన పార్టీ సీనియర్ నాయకులు గురువరాజు, జనసేన పార్టీ సంఘం మండల కార్యదర్శి హజరత్, జనసేన పార్టీ సంఘం మండల నాయకులు నెల్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మసముద్రం పంచాయితీలో జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం: బ్రహ్మసముద్రం మండల కేంద్రం, బ్రహ్మసముద్రం మండల కేంద్రంతో పాటు బ్రహ్మసముద్రం పంచాయితీలో ఎర్రప్పహట్టి, తిప్పయ్యహట్టి, ముక్కన్నహట్టి, నంజాపురం గ్రామాల్లో జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు గారికి మద్దతుగా వారి కుటుంబ సభ్యులతో కలిసి జనసేన, టిడిపి ఇంటింటా ఉమ్మడి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మేనిఫెస్టో అంశాలను, సూపర్ సిక్స్ పథకాలను వివరించడం జరిగింది. జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ గారి సూచనలతో ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరఫున నియోజకవర్గ జనసేన వీరమహిళలు షేక్ తార, మమత, కల్పన, కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణ, కళ్యాణదుర్గం మండల కమిటీ సభ్యులు చిత్తప్ప మరియు జనసేన-టిడిపి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

సోమవారం, 08 ఏప్రిల్ 2024





## సుగవాసి బాలసుబ్రమణ్యంకి మద్దతు తెలిపిన యల్లటూరు శ్రీనివాస రాజు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట పట్టణం, తోట కన్వెన్షన్ సెంటర్ లో రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆద్వర్యంలో వేలాదిమంది జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశం యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాజంపేటను అన్ని విధాలా మోసం చేసి, అభివృద్ధిని అడ్డుకున్న వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గర పడ్డాయని రాజంపేట నియోజకవర్గ జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన సుగవాసి బాలసుబ్రమణ్యం గారికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు. భవిష్యత్తులో జనసేన కార్యకర్తలకు, జనసైనికులకు, వీరమహిళలకు, జనసేన పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి అండదండలుగా ఉంటానని ఏ కష్టం వచ్చినా ఆ కష్టంలో తన భాగమై ఉంటానని ఈ ఎన్నికల్లో తనకు టికెట్ దక్కకపోయినప్పటికీ అధిష్టానం నిర్ణయం మేరకు కూటమి అభ్యర్థిని మనమందరం రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి గెలిపించాల్సిన బాధ్యత ఉందని కార్యకర్తలకు తెలిపారు. అధిష్టానం నుండి కూడా మనకు భవిష్యత్తులో సముచిత స్థానం లభిస్తుందని, ఎవ్వరూ బాధపడవద్దని ఆయన భరోసానిచ్చారు. మనందరి లక్ష్యం ప్రస్తుత ఆంధ్రప్రదేశ్లో ఉన్న సైకో, నియంత పాలన పోయి ప్రజాపాలన వచ్చేందుకు మనందరం కృషి చేయాలన్నారు. కూటమి అభ్యర్థి అయిన సుగవాసి బాలసుబ్రమణ్యం గారు మాట్లాడుతూ రాజంపేటను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన సభాముఖంగా హామీ ఇచ్చారు. రాజంపేటనుండి వెళ్లిపోయిన జిల్లా కేంద్రం, మెడికల్ కాలేజ్ తో పాటు అన్నిరంగాలలో రాజంపేటను అభివృద్ధికి కూడా కృషి చేస్తానన్నారు. అధికార పార్టీ నాయకుల తప్పిదంతో తెగిపోయిన అన్నమయ్య డ్యాం ను పునరుద్ధరించి రైతాంగాన్ని ఆదుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. శ్రీనివాసరాజు గారి లాంటి చదువుకున్న మంచి మనసున్న వ్యక్తులు రాజకీయాల్లోకి వస్తే వారి సహకారానికి ఇది నిదర్శనమని. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జనసేన కార్యకర్తలందరికీ భరోసాగా ఉంటానన్నారు.



## బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరికలు

శతఘ్ని న్యూస్: నరసాపురం: జనసేన పార్టీ సిద్ధాంతాలు మరియు బొమ్మిడి నాయకర్ నాయకత్వం నచ్చి, నరసాపురం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు తెన్నేటి సురేష్, గరికపూడి జేమ్స్ రాజు, తెన్నేటి ఏసు బాబు, బాలం శ్రీను, మెట్టపల్లి సుందర్ సింగ్, తెన్నేటి శేఖర్ బాబు, చిట్టం చిట్టిబాబు, మూటూరి లావణ్య కుమార్, బాలం శ్రీను, మోటుపల్లి రంగారావు, మల్లవరపు నాగేంద్ర, అయినపూడి ప్రభాకర్ మరియు దాదాపుగా 30 మంది నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ గారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.







